క్లుప్తంగా

రైతులకు విశిష్ట సేవలు అందించాలి



మోర్తాడ్: రైతులకు విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా విశిష్టమైన సేవలు అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచించారు. మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన రొక్కం మురళి ఇటీవల సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆయన జిల్లా నేతలతో కలిసి శుక్రవారం సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రిని కలిశారు. ఆయనను మంత్రి అభినందించారు. విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట్ అన్వేష్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ రాజేందర్ ఉన్నారు.

ఆర్మూర్ అభివృద్ధికి సహకరించండి



ఆర్మూర్: నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిసి సన్మానించి నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించారు. ఆయన వెంట బైండ్ల ప్రశాంత్, విజయ్ అగర్వాల్, అల్జాపూర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన ఏఎంసీ పాలకవర్గం



వేల్పూర్: ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం రాష్ట్ర కోఆపరేటివ్ లిమిటెట్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ సమక్షంలో వేల్పూర్ ఏఎంసీ పాలకవర్గం కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, ముత్యంరెడ్డి, రవి, నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల జాబితా పున:పరిశీలన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని 36 వార్డులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. కాగా కొన్ని వార్డుల్లో సర్వే పూర్తికావడంతో ఆ సర్వేలను మున్సిపల్ కమిషనర్ రాజు పున:పరిశీలిస్తున్నారు. యాప్‌లో అన్ని సరిగ్గా నమోదు చేశారా లేదా అని కమిషనర్ పరిశీలించారు. ఏవైనా తప్పులు నమోదు చేస్తే వారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన వారి వివరాలను నమోదు చేయాలన్నారు. సూపర్‌వైజర్ సలీం, సర్వేయర్ షాబాజ్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎంఈవో రాజాగంగారాం అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈవో హాజరై మాట్లాడారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లిష్ ఉపన్యాస, వ్యాసరచన, ఇంగ్లిష్ గ్రామర్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయులు, శోభారాణి, రాజేందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్‌లో..

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి తెలంగాణ ఇంగ్లిష్ ఒలంపియాడ్ ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శౌరిరెడ్డి, ప్రవీణ్, సుమతి, మహ్మద్ అశ్వాక్ అహ్మద్, ఉమేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కూలీలకు జీవన భృతి ఇవ్వాలి

డొంకేశ్వర్: రాష్ట్ర ప్రభుత్వం మూడెకరాల లోపు సాగు భూమి ఉన్న వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేల జీవన భృతి ఇవ్వాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కూలీలకు భృతి ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. నాయకులు గంగాధర్, సాయన్న, నరేశ్, చిన్నయ్య, తదితరులు ఉన్నారు.



ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు



ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..



సాలూర జెడ్పీహెచ్ఎస్‌లో..



నందిపేట్ పాలిటెక్నిక్ కళాశాలలో..

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

స్త్రీల విద్య, అభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని పలువురు అధికారులు, ఉపాధ్యాయులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సావిత్రిబాయి పూలే జయంతిని వివిధ సంఘాలు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిందని పలువురు వక్తలు అన్నారు. పలు చోట్ల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



మెందోరా మండలం పోచంపాడ్‌లో..



రుద్రూర్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఫుడ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు



బోధన్ పట్టణంలోని రాకాసీపేట్‌లో..



ముప్కాల్ మండలం కొత్తపల్లిలో..



మాక్లూర్ మండలంలో..



ఆర్మూర్ మండలం ఇస్సాపల్లిలో..



వేల్పూర్ మండలం పడగల్‌లో..



కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌లో



ఆలూర్ మండలంలో..



శక్కర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో..



ఎడపల్లి మండల కేంద్రంలో..



మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌లో..

పోచంపల్లిలో విచారణ చేపట్టిన తహసీల్దార్

వేల్పూర్: అవే దౌర్జన్యాలు శీర్షికన సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనం, పోచంపల్లి వీడీసీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో వేల్పూర్ తహసీల్దార్ సంతోష్ పోచంపల్లికి చేరుకొని విచారణ చేపట్టారు. పోచంపల్లిలో వీడీసీ సభ్యులు ఇళ్లపక్కన ఉన్న భూములను విక్రయిస్తున్నారని, వారి విక్రయాన్ని ఒప్పుకోని వారికి జరిమానా, సాంఘిక బహిష్కరణ విధించారని ఇటీవల కొందరు వేల్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాము ఎవరికి జరిమానా, బహిష్కరణ విధించలేదని వీడీసీ సభ్యులు తహసీల్దార్, ఇతర ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన పోచంపల్లిని సందర్శించారు. ఏయే భూములు ఉన్నాయి.. అవి ఏ విధంగా సంక్రమించాయో తెలుసుకున్నారు. ప్రభుత్వ భూమిలో చట్టబద్ధమైన హెచ్చరిక బోర్డు పాతేందుకు బోర్డును సిద్ధం చేసి తెచ్చారు. భూములకు సంబంధించి పూర్తి రికార్డులు లభించిన తర్వాత వాటిని ఏర్పాటు చేయిస్తానని వెల్లడించారు. పోచంపల్లి భూములపై లోతుగా విచారించిన తర్వాత తుది చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు. గ్రామంలో సాంఘిక బహిష్కరణ విధించినట్లు తన దృష్టికి రాలేదని, ఆ విధంగా జరిగినట్లు ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ గోపాల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



విచారణ జరుపుతున్న తహసీల్దార్ సంతోష్

సాక్షి ఎఫెక్ట్

హమాలీ కార్మికుల వంటా వార్పు



ఆర్మూర్‌లో నిరసన తెలుపుతున్న కార్మికులు

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లై హమలీలు శుక్రవారం వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హమాలీలు చేస్తున్న సమ్మె మూడో రోజుకు చేరడంతో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆరెపల్లి సాయిలు మాట్లాడుతూ 2024 సంవత్సరం హమలీలు చేసిన సమ్మె ఫలితంగా క్వింటల్‌కు రూ. 26 ఉన్నా రేట్లను రూ. 29 కి పెంచుతు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. జీవో అమల్లోకి వచ్చి గత ఆరు నెలలు కావస్తున్నా పెంచిన రేట్లను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం హమాలీలు వంటా వార్పు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. నాయకులు మౌలానా, సోమా శ్రీనివాస్, నరేశ్, కిష్టయ్య, ఫిరోజ్, రహీం, దుర్గం రాజేందర్, శ్రీకాంత్, పరశురాం, మల్లయ్య, నదీం తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ హమాలీ రెట్లు పెంచాలి

రుద్రూర్: సివిల్ సప్లయ్ హమాలీ రెట్లు పెంచాలని వర్ని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో హమాలీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. మూడు రోజులుగా సమ్మె చేస్తుంటే స్పందించడం లేదని ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యునూస్, షేక్ మైను, ఫారుఖ్, జావిద్, గౌస్, మైనుద్దీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

నవీపేట్/ బోధన్/ పెర్కిట్/ వేల్పూర్: నవీపేట్ మండలంలోని బినోల సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవితలు హైదరాబాద్‌లో వేర్వేరుగా శుక్రవారం ఆవిష్కరించారు. సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని లింగాపూర్, నాళేశ్వర్ గ్రామాల్లో నిర్మించిన గిడ్డంగుల ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు. సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ముద్రించిన డైరీ, క్యాలెండర్‌ను సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆవిష్కరించారు. ఆలూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘంలో నూతన క్యాలెండర్‌ను చైర్మన్ తంబూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. వేల్పూర్ మండల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్లను తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో బాలకిషన్ ఆవిష్కరించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్



వేల్పూర్‌లో పీఆర్టీయూ నాయకులు

అక్రమ ఇంటి నంబర్లు రద్దు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అసైన్‌మెంట్, ఓపెన్ ప్లాట్లకు అక్రమంగా కేటాయించిన 140 ఇంటి నంబర్లను రద్దు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో కేటాయించిన 600 ఇంటి నంబర్లపై ఫిర్యాదుల వచ్చినట్లు తెలిపారు. తొలి దశలో విచారణ చేసి అక్రమంగా కేటాయించిన 140 నంబర్లను రద్దు చేసినట్లు వెల్లడించారు. త్వరలో మిగిలిన వాటిపై విచారణ జరపనున్నట్లు తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



పెర్కిట్: పెర్కిట్‌లోని నారాయణ హైస్కూల్ విద్యార్థి మర్కంటి నిఖిల్ చంద్ర జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రజిని కుమారి శుక్రవారం తెలిపారు. మహారాష్ట్రలోని జలగావ్ స్టేడియంలో ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో నిఖిల్ పాల్గొంటాడని పేర్కొన్నారు. అనంతరం నిఖిల్‌ను ప్రిన్సిపల్ రజిని కుమారి, డీన్ సందీప్ అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు మీనా, మోహన్ పాల్గొన్నారు.

ఆవు తోకను కత్తిరించిన దుండగులు



రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్)లో పాకలో ఉన్న ఆవు తోకను దుండగులు కత్తిరించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నర్సయ్య రోజు లాగే పశువుల పాకలో ఆవును కట్టేశారు. ఉదయం పాకలోకి వెళ్లే సరికి ఆవు తోక కత్తిరించి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి ఆవు తోకను కత్తిరించారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

రుద్రూర్: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నూతనంగా ఏర్పాటైన పొతంగల్ మండలంలో రెసిడెన్షియల్ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన పొతంగల్ మండలంలో ఎస్సీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భజరంగ్ హన్మాండ్లు, సూదం అశోక్, శంకర్, గంగాధర్, సాయిలు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



సుమన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణ సర్వసమాజ్ ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సూచించారు. ఆర్మూర్ సర్వసమాజ్ నూతన అధ్యక్షుడి కొట్టాల సుమన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి సుమన్‌ను అభినందించి మాట్లాడారు. అంతకు ముందు పట్టణంలోని జెండా బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆకుల రాజు, శ్రీనివాస్, సర్వసమాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలకు పరామర్శ

నందిపేట్: మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మండలంలోని ఐలాపూర్, శాపూర్, పలు గ్రామాల బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు తదితరులు ఉన్నారు.

నేటి సమావేశానికి చెరుకు రైతులు తరలి రావాలి

బోధన్/ రుద్రూర్: ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం నిర్వహించే సమావేశానికి చెరుకు రైతులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ సాలూర మండల అధ్యక్షుడు, హున్సా సొసైటీ చైర్మన్ మందర్న రవి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మూతపడిన బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ, చెరుకు పంట సాగు అంశాలపై చర్చించేందుకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలో ఎడపల్లిలోని సరయూ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి చెరుకు రైతులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఎడపల్లి మండలంలోని సరయు ఫంక్షన్ హాల్‌లో శనివారం చెరుకు సాగు చేస్తున్న రైతులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి వెంకటేశ్ పేర్కొన్నారు. సమావేశానికి రైతులు రావాలని కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – క్రావెన్ ది హంటల్ (తెలుగు)-12.10, 6.35, 9.30; బేబీజాన్(హిందీ) - 3.05

స్క్రీన్-2 – మార్కో (తెలుగు) - 10.00, 1.05, 7.05, 10.10; మ్యాక్స్ (తెలుగు) - 4.10

స్కీన్-3– పుష్ప-2 (తెలుగు) - 12.00; ముఫాసా (తెలుగు) - 4.25, 7.15, 10.05

స్కీన్-4 ముఫాసా (తెలుగు) - 10.45; పుష్ప2 - 1.35, 6.00, 10.25

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫషియన్)

స్క్రీన్-1 మాక్స్ (తెలుగు)-10.20 10.40 సై (తెలుగు) - 12.55; మార్కో (తెలుగు) - 4.05; పుష్ప-2 (తెలుగు)-6.55

స్క్రీన్-2 ముఫాసా(తెలుగు)3డీ-10.35; మాక్స్ (తెలుగు) - 1.05; పుష్ప-2 (తెలుగు) - 3.45; మార్కో -7.40, 10.35

స్క్రీన్-3 పుష్ప-2(తెలుగు)-1.05 9.50 ముఫాసా 3డీ- 5.00, 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 పుష్ప-2 (తెలుగు) - 10.20, 2.45; మార్కో (తెలుగు) - 7.10; ముఫాసా (3డీ ఇంగ్లీష్) - 10.15

స్క్రీన్-2 ముఫాసా (3డీ తెలుగు) -11.00, 1.50, 4.40, 7.30; పుష్ప-2 (హిందీ) - 10.20

స్క్రీన్-3 మార్కో (తెలుగు) - 11.05; పుష్ప-2 (హిందీ) - 2.10; పుష్ప-2 (తెలుగు) - 6.15; బేబీజాన్ (హిందీ) - 10.40

స్క్రీన్ -4 క్రావెన్ ది హంటల్(తెలుగు) - 11.00, 7.55; క్రావెన్ ది హంటల్ (ఇంగ్లీష్) - 5.00; మార్కో(తెలుగు) - 1.55, 10.50

లలితామహల్ యుఐ (తెలుగు) - 11.15, 2.15; విడుదల2 (తెలుగు) - 6.15,9.15

దేవి మార్కో-11.00 2.15 6.10 10.10

నటరాజ్ మ్యాక్స్ (తెలుగు) - 2.00, 9.00; క్రావెన్ ది హంటల్(తెలుగు)- 11.00, 6.00

విజయ్ పుష్ప-2 (తెలుగు) - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,000	వెండి(కిలో)	92,500
22 క్యారెట్స్	73,815		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

సంక్షిప్తం

పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలి

ఆర్మూర్‌టౌన్: త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపించాలని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బగొని అశోక్‌గౌడ్ కోరారు. ఆర్మూర్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సురేశ్, అంబదాస్, మహేశ్, వెంకటేశ్, సూరి, దశరథ్, జీవన్‌గౌడ్, భువనేశ్వర్, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థుల స్కాలర్‌షిప్ పెంచాలి

ఆర్మూర్‌టౌన్: కళాశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను రూ. 20వేలకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యామ్ ప్రసాద్ డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద వివిధ కళాశాల విద్యార్థులతో కలిసి శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యక్రమంలో మంచిర్యాల ప్రభాకర్ చారి, నడకుడ రవి, కొట్టూరి గిరిరాజ్, సురేశ్ రుక్మాజి, ఇంద్రాల లచ్చయ్య, రాసరాము, కొరపాల వెంకట్, మల్లికార్జున్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు ఎనిమియా ముక్త్ భారత్ ప్రోగాంలో భాగంగా రాష్ట్రీయ బాల్ స్వస్త్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు సంతోష్, మమత, ఫార్మసిస్ట్ శ్రావణ్‌గౌడ్, ఏఎన్ఎం వినోద, హెచ్ఎం సదాశివ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నవీపేట: మండలంలోని నాగేపూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాప పండరి, మహేందర్‌రెడ్డి, హెచ్ఎం సొడ ఇందిర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో ముగ్గుల పోటీలు

బోధన్‌టౌన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని విజయసాయి పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాఠశాల అకాడమిక్ ఇన్‌చార్జి సువర్చల, ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలి

డొంకేశ్వర్: జిల్లాలో మత్స్య సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ ఫిషరీష్ చైర్మన్ బోర్గాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మత్స్య శాఖ ఏడీ ఆంజనేయస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. మత్స్యకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో జిల్లా సంఘం ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. అలాగే సొసైటీలతో సభ్యత్వాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. శ్రీనివాస్, అన్నయ్య, పెద్దన్న, రాజు, నారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని వంటశాలలో ఒక సిలెండర్, అయ్యప్ప సన్నిధానం నుంచి రెండు సిలిండర్లను ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రదీప్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899